# పథకాల హోరు.. ప్రచార జోరు

- మానకొండూర్ నియోజకవర్గంలో దూసుకెళ్తున్న బీఆర్ఎస్



మహాత్మానగర్‌లో పూజలు చేసి ప్రచారం ప్రారంభిస్తున్న నాయకులు(ఫైల్)

తిమ్మాపూర్, అక్టోబర్ 30: మానకొండూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ప్రచారంలో దూకుడు పెంచింది. ఇటీవలే సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోలోని నూతన పథకాలు, పాత పథకాలను ప్రచారం చేసుకుంటూ ప్రతి రోజు ఉదయం ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ జోష్‌మీదున్నది. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను భారీ మెజార్టీతో గెలిపిచేందుకు గులాబీ దండు శ్రమిస్తున్నది.

మానకొండూర్ నియోజకవర్గంలో మానకొండూర్, తిమ్మాపూర్, శంకరపట్నం, గన్నేరువరం, ఇల్లంతకుంట, బెజ్జంకి మండలాలు ఉండగా.. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రచార రథానికి మానకొండూర్ మండలంలోని గట్టుదుద్దెనపల్లి గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో పూజలు జరిపించి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఇల్లంతకుంట, బెజ్జంకి, గన్నేరువరం, తిమ్మాపూర్, శంకరపట్నం, మానకొండూర్ మండలాల్లో ప్రజాఆశీర్వాద సభలు నిర్వహించారు. సోమవారం గన్నేరువరం మండలంలోని పారువెల్ల గ్రామంలోని శ్రీ లక్ష్మీగణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి పలు గ్రామాల్లో ప్రచారాన్ని ప్రారంభించారు.

### పథకాలే బలం

బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో భాగంగా గత పదేండ్లలో తెలంగాణ సాధించిన విజయాలు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, మళ్లీ అధికారంలో వస్తే ప్రవేశపెట్టే మ్యానిఫెస్టోలోని పథకాలను వివరిస్తూ ఓట్లు అడుగుతున్నారు. ప్రచారంలో భాగంగా ఏ గ్రామాన్ని చూసినా గులాబీ సైనికులు పెద్ద ఎత్తున తిరుగుతూ ఇంటింటా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. మానకొండూర్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ ముందుకు సాగుతున్నారు.

### క్యాడర్ జోష్

మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు పార్టీ క్యాడర్ జోష్‌మీదుంది. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మరోసారి భారీ మెజార్టీతో గెలిచేలా స్వచ్ఛందంగా పార్టీ కోసం నాయకులు, కార్యకర్తలు కష్టపడుతున్నారు. గత ప్రభుత్వాల పాలన, తెలంగాణ ప్రభుత్వ పాలనను బేరీజు వేసి ప్రజలకు అర్థం అయ్యేలా వివరిస్తున్నారు.

### ప్రతిపక్షాలు బేజారు

బీఆర్ఎస్ పార్టీ ఇంటింటా ప్రచారంలో దూసుకెళ్తుండగా.. ప్రతిపక్ష పార్టీల ప్రచారానికి ప్రజల నుంచి పెద్దగా స్పందన లేకపోవడంతో బేజారవుతున్నారు. ఇక మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటైతేనే పథకాలు ఆగవనే నమ్మకం ప్రజల్లో కలుగుతున్నది.

# ఆదరించండి.. అండగా ఉంటాం

- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు
- ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న పార్టీ శ్రేణులు



తిమ్మాపూర్ రూరల్: నేదునూర్ శివారులో పొలాల్లో మహిళలను కారుగుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న సర్పంచ్, ఎంపీటీసీ, తదితరులు

శంకరపట్నం, అక్టోబర్ 30: ఓటర్లు బీఆర్ఎస్ పార్టీని ఆదరించాలని జడ్పీటీసీ లింగంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంట మహిపాల్ కోరారు. సోమవారం మానకొండూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు కేశవపట్నం, లింగాపూర్, తాడికల్, వంకాయగూడెం, కొత్తగట్టు, కన్నాపూర్, కరీంపేట్, ఆముదాలపల్లి తదితర గ్రామాల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఆదరించండి.. అండగా ఉంటాం.. అంటూ ఓటర్లను కలిసి అభ్యర్థించారు. కారు గుర్తుకు ఓటు వేసి డాక్టర్ రసమయి బాలకిషన్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ప్రచారంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు పెద్ది శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ కాటం వెంకట రమణారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ చౌడమల్ల వీరస్వామి, ఆర్‌బీఎస్ జిల్లా సభ్యుడు అంతం తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉమ్మెంతల సతీశ్‌రెడ్డి, మోత్కూరి సమ్మయ్య, బొజ్జ కోటిలింగం, కొత్తపల్లి రవి, మ్యాకల కుమార్, కల్లూరి పోచయ్య, నాంపెల్లి ఆదిత్య, సంపత్, రవీందర్ పాల్గొన్నారు.

***మానకొండూర్ మండలంలో..***

మానకొండూర్ రూరల్, అక్టోబర్ 30: మండలంలోని ముంజంపల్లి, వన్నారం, శ్రీనివాస్‌నగర్, వెల్ది, అన్నారం, వేగురుపల్లి, కొండపల్కల, గట్టుదుద్దెనపల్లి తదితర గ్రామాల్లో సోమవారం బీఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగింది. ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నేతలు, మహిళా నాయకులు ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కారుగుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వన్నారంలో ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, ప్రచారాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**తిమ్మాపూర్ మండలంలో..**

తిమ్మాపూర్ రూరల్, అక్టోబర్ 30: మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. నేదునూర్ శివారులో పొలంలో పనిచేస్తున్న మహిళలను సర్పంచ్ వడ్లూరి శంకర్, ఎంపీటీసీ కనుకం కొమురయ్య నాయకులతో కలిసి ఓటు అభ్యర్థించారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తేనే మరింత అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**హన్మాజిపల్లిలో**

గన్నేరువరం, అక్టోబర్ 30:మండలంలోని హన్మాజిపల్లి గ్రామంలో సోమవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మేనిఫెస్టో అంశాలు, బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి పనుల గురించి ఓటర్లకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి రసమయి బాలకిషన్ భారీ మెజార్టీతో గెలిపించి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ లింగాల మల్లారెడ్డి, ఉపసర్పంచ్ మల్లేశం, నాయకులు సంజీవరెడ్డి, నందికొండ కిషన్ రెడ్డి, దాసరి నర్సయ్య, మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, సంపత్, శ్రీనివాస్, రాములు, సుమన్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



శంకరపట్నం: కేశవపట్నంలో డాక్టర్ రసమయి బాలకిషన్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీటీసీ శ్రీనివాసరెడ్డి, తదితరులు



గన్నేరువరం: హన్మాజిపల్లిలో ఓటరుకు కరపత్రాన్ని అందించి ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కారు గుర్తుకే ఓటేయాలని రామోజీపేటలో ప్రచారం చేస్తున్న జడ్పీ వైస్‌చైర్మన్ సిద్ధం వేణు, ఏఎంసీ మాజీ చైర్మన్ వేణు, నాయకులు

# అభివృద్ధిని చూసి ఓటేయండి

- రాజన్న సిరిసిల్ల జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు

ఇల్లంతకుంట, అక్టోబర్ 30: స్వరాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు ఓటేయాలని జడ్పీ వైస్‌చైర్మన్ సిద్ధం వేణు కోరారు. సోమవారం ఆయన ఇల్లంతకుంట మండల కేంద్రంతోపాటు రామోజీపేట, తిప్పాపూర్, వెంకటాపూర్, వంతడుపుల గ్రామాల్లో పార్టీ శ్రేణులతో కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధం వేణు మాట్లాడుతూ, రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి మరోసారి బీఆర్ఎస్‌కు భారీ మెజార్టీ అందించాలని కోరారు. ప్రభుత్వం అందించిన పథకాలకు ఇంటింటా ప్రచారం చేస్తూ, రసమయి బాలకిషన్‌ను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. సాగునీరు, నిరంతర విద్యుత్, రోడ్లు, చిన్న జిల్లాల ఏర్పాటుతో పరిపాలన సులభమైందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రం అంధకారమయం అవుతుందని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి బీఆర్ఎస్‌కు అధిక మెజార్టీ అందించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిడి సంజీవ్, మాజీ చైర్మన్ చింతపెల్లి వేణురావు, సర్పంచులు కూనబోయిన భాగ్యలక్ష్మి, దమ్మని లక్ష్మి, కట్ట వెంకట్‌రెడ్డి, గొడిసెల జితేందర్‌గౌడ్, కంకటి మనెవ్వ, ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య, ఉపసర్పంచ్ సాదుల్, నాయకులు కూనబోయిన బాలరాజు, బొప్ప శ్రీనివాస్, బాగయ్య, రమేశ్, లక్ష్మణ్, ఉస్మాన్, భాస్కర్, రాములు, శ్రీనివాస్, నవీన్‌రెడ్డి, శ్రీనివాస్, శంకర్, తిరుపతి, శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్ మధు, తదితరులు పాల్గొన్నారు.



పోతుగల్‌లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ధాన్యం సేకరిస్తున్న హమాలీలు

## ధాన్యం సేకరణ షురూ..

ముస్తాబాద్, అక్టోబర్ 30: పోతుగల్‌లో సహకార సంఘం ఆధ్వర్యంలో సంఘ పరిధిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ధాన్యం సేకరణ సోమవారం షురూ అయింది. పోతుగల్ సహకార సంఘం పరిధిలోని పోతుగల్, ఆవునూర్, తుర్కపల్లి, కొండాపూర్, తెర్లుమద్ది, రామలక్ష్మణులపల్లె గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణను నిర్వాహకులు,స్థానిక రైతులు ప్రారంభించారు. ధాన్యంలో తేమశాతంతో పాటు పొల్లు లేకుండా చూడాలని నిర్వా హకులు రైతలను కోరారు. గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని తెలిపారు.

## జిల్లా కవయిత్రీకి సన్మానం

గంభీరావుపేట, అక్టోబర్ 30: మండలంలోని మల్లారెడ్డిపేటకు చెందిన కవయిత్రీ ఆకుల రాజ్యలక్ష్మిని సోమవారం కలం స్నేహం సాహితీ సంస్థ ఆధ్వర్యంలో సన్మానించారు. యాదాద్రిలో కలం స్నేహం సాహితీ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కవి సమ్మేళనం నిర్వహించారు. సమ్మేళనంలో కవయిత్రీ రాజ్యలక్ష్మి పాశాస్త్రంపై కవితలు రాసి వినిపించారు. ప్రతిభ కనబర్చిన వీరిని సంస్థ అధ్యక్షుడు సినీ గేయ రచయిత గోపాల ఆచార్య వారిని శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందించారు.

## ముగిసిన బ్రహ్మోత్సవాలు

ముస్తాబాద్, అక్టోబర్ 30: మండల కేంద్రంలోని శ్రీశివకేశవ ఆలయంలో ఐదు రోజులుగా జరిగిన బ్రహ్మోత్సవాలు సోమవారంతో ముగిశాయి. స్వామి వారి కల్యాణం, రథోత్సవాన్ని ఆలయ కమిటీ నిర్వాహకులు వేదపండితుల మంత్రోచ్చరణలతో వైభవంగా నిర్వహించారు. ఉత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి సర్పంచ్, వార్డు సభ్యు లు, ఆలయ కమిటీ చైర్మన్ దేవయ్య, డైరెక్టర్లు,కృతజ్ఞతలు తెలిపారు.

## ఓటు హక్కును వినియోగంచుకోవాలి

ఇల్లంతకుంట : అక్టోబర్ 30 : మొదటి సారి ఓటు హక్కు పొందిన యువత నిర్మోహమాటంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సీఐ సదన్ కుమార్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బస్సు కోసం వేచి ఉన్న యువతులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు.

## పోస్టర్ ఆవిష్కరణ

గాంధీచౌక్, అక్టోబర్ 30: బీఆర్ఎస్‌కి మద్దతుగా నవంబర్ 4న హైదరాబాద్‌లో నిర్వహించే న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనం పోస్టర్‌ను విష్కరించారు. సోమవారం సిరిసిల్లలో పలువురు జిల్లా న్యాయవాదులు ఈ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి జిల్లా న్యాయవాదులు హాజరై విజయవంతం చేయా లని కోరారు. ఇక్కడ న్యాయవాదులు నర్సింగ రావు, రవీందర్‌రావు, అనిల్,వెంకట్, నాగ రాజుగౌడ్, గోవర్ధన్, విష్ణు, ప్రసాద్‌గౌడ్, రాజేశ్, శంకర్, కల్యాణిలు ఉన్నారు.